# దొరగారి అల్పాహారం

తలుపు తట్టిన శబ్దం విన్న జానకి భర్త వచ్చాడనుకొని వుత్సాహంతో పరుగెత్తింది. కాని, తలుపు తెరిచేసరికి ఆమె వుత్సాహం, సంతోషం, పటాపంచలయ్యాయి. ఆమె యెదుట భర్త లేడు... పోలీసు యిన్‌స్పెక్టరు!

"కృష్ణమూర్తి యింట్లో వున్నాడాండీ?" ప్రశ్నించాడు పోలీసు యినస్పెక్టరు. అతని గొంతులో అధికారస్వరం వుట్టిపడుతోంది. జానకి బెదిరిపోయింది.

"లేరండి..." అంది తడబడుతూ.

"ఇంకా, ఆఫీసునుంచే రాలేదా యేమిటి?"

"లేదండి...యింకా రాలేదు..." అంది జీరవోయిన గొంతులో.

"సరే, మళ్ళీ వస్తాలెండి..." అనుకుంటూ వెళ్ళిపోయాడతను.

జానకి దభాలున తలుపు మూసి వగర్చుకుంటూ యింట్లోకి పరుగెత్తింది.

"అత్తయ్యా: అత్తయ్యా: ఆయనకోసం పోలీసు యినస్పెక్టరు వచ్చాడు..." భయవిహ్వలయై అరిచింది జానకి.

వృద్ధురాలు వరసమ్మ ఒక్కమారుగ చలించిపోయింది. ఆమెకి పరిస్థితి ఒకపాట్న అవగాహన కాలేదు.

"పోలీసు యినస్పెక్టరు అబ్బాయికోసం వచ్చాడా? ఎందుకు?" ఆత్రుతగా అంది వరసమ్మ.

"ఏమోనత్తయ్యా! మళ్ళీవస్తాననుకుంటూ పోయాడతను...నాకేమిటో భయంగా వుందత్తయ్యా:" రుద్ధకంఠంతో అంది.

"నాకూ భయంగానే వుంది జానకీ! అబ్బాయి యేం అపరాధం చేశాడని? వీడలాంటి మనిషి కాడే! ఏమీ అర్థం కాకుండా వుంది."

"ఏమో నత్తయ్యా! ఆయనమీద గిట్టనివాళ్ళెవరైనా కుట్రపన్నారేమో! రోజులెప్పుడూ మనవి కావుగదా!" అని ఏడుపు గొంతుకతో అంది జానకి.

మళ్ళీ తలుపు తట్టిన శబ్దం వినిపించింది.

జానకి గుండెలు విపరీతంగా కొట్టుకోసాగాయి.

"చూడమ్మా, జానకీ! అబ్బాయి వచ్చి తట్టున్నాడు"! అంది వరసమ్మ ఆత్రంగా.

"ఏమో, మళ్ళీ ఆ యినస్పెక్టరే వచ్చాడేమో నత్తయ్యా!" అంటూనే బితుకు బితుకుమంటున్న గుండెలతో, తడబడే అడుగులతో పోయి తలుపు తెరిచింది.

కృష్ణమూర్తి సాక్షాత్తూ ఆ శ్రీకృష్ణ పరమాత్మలా ప్రత్యక్షమయ్యాడు. ఆనాడు ఆ రుక్మిణిలా సంతోషంతో వుప్పొంగిపోయింది యీనాటి జానకి. ఆమె ముఖం అప్పుడే వికసించిన పుష్పంలా విప్పారింది. కాని, ఆ సంతోషం యెంతోసేపు లేదు.

"లోపలికి వచ్చెయ్యండి చప్పున..." అంటూ భర్త లోపలికి రాగానే తలుపు దభాల్న మూసి గడియ వేసింది.

భార్య ప్రవర్తన కృష్ణమూర్తికి అణుమాత్రమైనా అర్థం కాలేదు.

"ఏమిటి జానకీ! యెందుకలా బెదురుతున్నావు? ఏమయ్యింది?" అక్కడే ప్రశ్నించాడు కృష్ణమూర్తి. కాని జానకి అక్కడే జవాబు చెప్పే స్థితిలో లేదు.

## ముద్దంశెట్టి హనుమంతరావు

"లోపలికి పదండి చెప్తాను..." అంటూ వడివడిగా ముందు నడిచింది.

"ఏంరా అబ్బాయ్, ఆఫీసునుండి రావటం యివ్వాళ యింత ఆలశ్యం చేశావేం?" అడిగింది వరసమ్మ. ఆమె మాటల్లో కూడా యేదో అవ్యక్తమైన భయం యిమిడివుందని పసిగట్టేశాడు కృష్ణమూర్తి.

"కాస్త పనుండి ఆఫీసులో వుండాల్సి వచ్చిందమ్మా! ఇంతకీ మీరు యెందుకదోలా అగుపిస్తున్నారు? యేం జానకీ, యిప్పుడైనా చెప్తావా?" అన్నాడు.

"మీరే చెప్పండత్తయ్యా!" భయంతో అంది జానకి. కృష్ణమూర్తి సహించలేకపోయాడింక.

"ఏమిటమ్మా, యిదంతా? ఏం జరిగిందో చెప్పండి..." విసుగ్గా అన్నాడు.

"నీకోసం పోలీసు యినస్పెక్టరు వచ్చాడ్రా! నువ్వు లేవని చెప్పడంతో మళ్ళీ వస్తానంటూ వెళ్ళిపోయాడు. నిజం చెప్పరా అబ్బాయ్...నువ్వేమైనా నేరం చేశావా?" బాధగా అంది వరసమ్మ.

కృష్ణమూర్తి ఆపాదమస్తకం వణికిపోయాడు. ఎప్పుడూ లేని ఆపద, అత యేమిటొచ్చిపడిందా అనితల్లడిల్లిపోయా

"ఏమిటమ్మా, నువ్వూ అలాగే తావు? నేనెల్లాంటిమనిషినో నీకు తెలి నాకేమిటో ఇదంతా అర్థంకాకుండా ఇందులో యేదో పొరపాటు వుండొచ్చు...మళ్ళీ వస్తానన్నాడు అసలు విషయమేమిటో కనుక్కుం నుందు..." అని కృష్ణమూర్తి అన్నా లేదో, చప్పున అందుకుంది జానకి.

"అంత పనీ చెయ్యకండి, మీకు ముంటుంది...ఈసారి అతను వస్తే యింట్లో లేరని చెప్పేస్తాలెండి... మాత్రం అతని యెదుటికి పోవద్దు..." యేమేమిటో వూహించుకొని కు తోంది.

"అదేమిటి జానకీ! ఇవ్వాళ లేరని చెప్తావు...రేపు చెప్తావు... కాలం వాళ్ళ కళ్ళు కప్పగలవు? చెప్పినా వాళ్ళు నమ్మతారా? అ నేరమే కదూ! బలవంతంగా యిం రావచ్చు, యేముంది?" అన్నాడు నిరుత్సాహంగా.

"మీరన్నీ యిల్లాంటి అడ్డువాదనలే స్తారు. మీరు కంటబడిన తక్షణం, తనతోపాటు మిమ్మల్ని పోలీసు తీసుకుపోతే, ఆడవాళ్ళం మేం నెత్తీ కొట్టుకోవటం తప్పించి, చేసేదే చెప్పండి? పక్కింటి ప్రకాశంగారు యీరోజు వూళ్ళో లేరు...వుంటే, వతోనైనా మొరపెట్టుకునివుందే అన్నది జానకి. కృష్ణమూర్తికి పాటు, కోపం కూడా వచ్చింది.

"నువ్వన్నీ ముందుగా వూహిస్తా జానకీ! నన్ను స్టేషనుకి తీసుకుపో నేరం నే నేమైనా చేస్తేకదూ!" కాస్త గట్టిగా.

"మెల్లిగా మాట్లాడండీ! మీరన్న నిజమే. మన నిర్దోషిత్వంగురించి చెప్పుకోవడంలో తప్పేమీ లేదు. మీకు విరోధులెవరైనా వుండి, పగ యేదో కుట్ర పన్ని, ఆ వలలో యిరికించాలని ప్రయత్నించవ భర్తకి నచ్చజెప్పడానికి యెంతో ప్ర స్తోంది జానకి. వరసమ్మ కూడా కేసుకొచ్చింది.

"పో, (వెర్రి) అబ్బాయ్. రేపు పక్కింటా యన వస్తే, నేను వతనితో మాట్లాడతాలే; అంతోటి దానికి మాత్రం నువ్వు యినస్పెక్టరు కళ్లె దుట పడకు. పెద్దదాన్ని...యెందుకు చెప్తున్నానో ఆలోచించు" అంది నరసమ్మ.

కృష్ణమూర్తికి పిచ్చెత్తినట్టవుతోంది. తనకి విరోధు లెవరూ లేరని అతనికి తెలుసు. కాని, అది ఖచ్చితంగా చెప్పటం యెలా? ఏమో, కొందరు పైటికి మంచిగా వుంటే లోలోన గోతులు త్రవ్వకూడదూ!...అదీ సంభవమే! ఆడవాళ్ల అనుమానాన్ని అంత వేగంగా కొట్టి పారేయకూడదు...ఇంతకీ ఆ నేర మేమిటో!...యిలా పరిపరివిధాల ఆలో చనలు సాగించాడు మూర్తి.

కొన్ని నిముషాలు గడిచాయి...

మళ్లీ తలుపు తట్టిన శబ్దమయ్యింది. ముగ్గురూ ఒకారి మొహాలు ఒకారు చూసుకు న్నారు. జానకి కళ్ళు తిరిగాయి...చెమ్మగిలిన కళ్ళు చీరచెంగుతో ఒత్తుకొని చరచరా వెళ్లింది. ఆమెకి తెలుసు ఆ వచ్చినవాడు యినస్పెక్టరేనని. తలుపు తెరిచింది. ఎదురుగా యినస్పెక్టరు!

"ఓ, మీరా! మా ఆయన వచ్చారేమో ననుకున్నాను" అంది బెదురుతూ. ఎంత ధైర్యం తెచ్చిపెట్టుకోవాలని ప్రయత్నించినా చివరికా బెదురు తప్పిందిగాదు. ఇనస్పెక్టరు మాత్రం యెలా అనుకుంటాడు, ఆమె అబద్ధం చెప్తూందని...?

"ఇంకా ఆఫీసునుండి రాలేదా యేమిటమ్మా?" అన్నాడు యినస్పెక్టరు విసుగ్గా.

"లేదండీ ...... యెక్కడికి వెళ్లారో యేమిటో!" అంది జానకి.


"అనవసరంగా తిరగడమయ్యింది...సరే, రేపు రావాలిమరి..." గొణుక్కుంటూ వెళిపోయాడు యినస్పెక్టరు.

తాత్కాలికంగా జానకి గుండెలు కుదుట పడ్డాయి. తలుపు దఢేలున వేసి యింట్లోపలికి నడిచింది.

"వెళ్ళిపోయాడా?" అంది నరసమ్మ ఆత్రుతగా.

"వెళిపోయాడత్తయ్యా! కాని, రేపు మళ్ళీవస్తాట్ట" నిరుత్సాహంగా, ఖుస్సురను కుంటూ అంది జానకి.

"నేను చెప్పలేదూ! ఈ వేళ కాపోతే రేపువస్తాడు. లేదా యీరాత్రి పదిగంటలకే రావొచ్చు. వాళ్ల వుద్యోగమే అది...అందుకే నేను కలిసి, సంగతి సందర్భాలు తెలుసు కుంటానంటే మీరు ఆటంకపర్చారు." చప్పున అన్నాడు కృష్ణమూర్తి. "సరే లేరా! యీ వేళ రాత్రికి పక్కింటాయన వస్తాడు. రేపువుదయమే ఆయనతో మాట్లాడుతాను. ఆయన యేం చెయ్యమంటే, అదిచేద్దాం... అతను అనుభవజ్ఞుడు......బాగా పలుకుబడి కూడావుంది" అంది నరసమ్మ.



తిరుపతి సింహద్వారముపైని ప్రతిమలు
—ఫొటో : ఏ. కమలనాభయ్య-నెల్లూరు.]

జానకి యింక దుఃఖాన్ని అపుకోలేక పోయింది. చిన్నగా యేడుపు మొదలు పెట్టింది.

"ఎందుకు జానకీ ఆ యేడుపు? ఇప్పుడేమీ కొంపమునిగిపోవడం లేదులే ... నిజానిజాలు తెలుసుకోకండా అనవసరంగా మనం గాభరాపడ్డం యెందుకు?" లోలోపల గుండెలు పీచుపీచుమంటున్నా ఆడవాళ్ళలా తనూ గాభరాపడిపోవటం, మరింత ప్రమాద మనిపించి ధైర్యవచనాలు పలకడం మొదలు పెట్టాడు మూర్తి.

తరువాత అంతా భోజనాలకు లేచారు. ఆ రాత్రి ఆ యింట్లో యెవ్వరికీ సరిగ్గా నిద్ర పట్టలేదు పాపం!

* * *

పక్కింటి ప్రకాశంగారు అనుకున్న వేళకి రాలేకపోయారు. మరుచటిరోజు వుదయం నరసమ్మ వెళ్ళేసరికి ఆయన రానట్టు వార్త విని, దిగాలుపడిపోయింది. జానకి మరీ బెంగ పెట్టుకుంది. ఏ క్షణాన పోలీసుయినస్పెక్టరు వస్తాడోనని వాళ్ల గుండెలు బితుకు, బితుకు మంటూ నేవున్నయ్.

కృష్ణమూర్తి ఆఫీసుకి బైలుదేరేవరకూ యే యినస్పెక్టరూ రాలేదు. అతను ఆఫీసుకి బయలేరుతూంటే, తల్లీ, భార్యాకూడా వెళ్ళొద్దని ఒకటే పట్టుపట్టారు. వాళ్ళ బాధ స్థానికి నవ్వుకుని వెళ్లిపోయాడు. అతను వెళ్లి పోయిన కాస్సేపటికి ప్రకాశంగారు



రోజూ దర్జాఅయిన వస్త్రధారణ

—ఆయనకు బట్ట శ్రుంగుననను బాధ లేదు!

దుస్తులు శ్రుంగకుండా సొగసుగ ఉండుటకు ఆయన బట్టలు కొనేటప్పుడు 'శాన్ఫొరైజర్' ట్రేడు మార్కు ఉన్న వాటినే కొంటారు. కనుక బట్ట శ్రుంగుతుందనే బాధ ఆయనకు లేదు. 'శాన్ఫొరైజర్' లేబిలుగల బట్ట ఫ్యాక్టరీనుండి వచ్చే ముందే తగినంత శ్రుంగించబడుతున్నది కనుక యింక శ్రుంగనే శ్రుంగదని ఆయనకు తెలియును.

లేబిలుమీద 'SANFORIZED' REGD TD MK

ఈ గుర్తు ఉన్నదా అని గమనించండి

అలాచేస్తే మీ దుస్తులు కొలినట్లుగా ఎన్నటికీ శ్రుంగవు!

శాశ్వత వేయబడిన 'శాన్ఫొరైజర్' అనే ట్రేడు మార్కుకు అధికారులైన క్లూయెట్, పీబాడి అండ్ కంపెనీ ఇన్కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఏ. లో సంస్థాపితము) వారిచే ప్రచురింపబడినది. ఈ కంపెనీ యొక్క కచ్చితమైన ప్రమాణములకు తగినట్లు శ్రుంగకుండా ఉంటేనే బట్టలమీదనే 'శాన్ఫొరైజర్' ట్రేడు మార్కు వేయుటకు అంగీకారము ఉన్నారు.

వివరములకు: 'శాన్ఫొరైజర్' సర్వీస్, 9క, మెరిన్ డ్రైవ్, బొంబాయి 2

ACP. 4367


# భయం

వచ్చారు. ఆయన్ని చూశాక, ప్రాణాలు లేచివచ్చినట్టయ్యాయి జానకిలకు.

"అక్కయ్యగారూ! ఉదయం మీరు వచ్చారట, యింటో పడుతూ...... నేనిప్పుడే వస్తున్నా మీ యింటికే వచ్చేశా...... విశేషం?" అంటూనే లోపలికి ప్రకాశంగారు.

ఆయన కూర్చున్నాక విషయమ త్వరంగా చెప్పింది వరసమ్మ. ప్రక అంతావిని విస్తుపోయారు. కృష్ణ గణాలు అతనికి బాగా తెలుసు. అతనిపై నేరారోపణ జరిగిందంటే పోయాడు. ఇందులో యేదో వుండవచ్చునని అతనికి దృఢ కలిగింది.

"మాకు యీ ఆపద తప్పించాలం యెన్నటికీ మర్చిపోం బాయనా!" వరసమ్మ.

"మీరు బొత్తిగా దిగజారిపోతే అక్కయ్యగారూ; మీ అబ్బాయి వాదూ, ఆపద, రాకుండా చూ వాడి. ఇంతవరకూ యీ రోజు పోలీ స్పెకరు రాలేదు కదూ!" ప్రకాశంగారు పాలోచనగా.

"ఉహూ రాలేదు.... సాయ వస్తాడేమో! లేదంటే ఆఫీసుకి వెళ్తా

"సరేలెండి ... సాయంత్రం నోమారు కలిసి నేనే స్వయంగా ఠాణాకి వెళ్ళి విషయం కనుక్కు మీరు మాత్రం ధైర్యంగా వుండండి నేనొస్తా... అమ్మాయి జానకీ, కంట తడిపెట్టుకోకూడదు ... ఎం అధైర్యం? ఏమీ భయంలేదని నే న్నాగా! వస్తామరి" అంటూ వెళ్ళా రాయన.

ప్రకాశంగారి మాటలు విన్నాక వరసమ్మ, జానకి, కొంత కుదుటబడ్డారు.

* * *

సాయంత్రం నాలుగ్గంటలు కొ కృష్ణమూర్తి మనసు బాగుండకపో హాఫ్లీవు తీసుకుని యింటికి కైలా మొహం వేలేసుకుంటూ, నీరసంగా పోతున్నాడు. అతని మెదడులో అ కంగా ఆలోచనలు అల్లుకుపోతున్నా అకస్మాత్తుగా యెవరో తనని పిలి అనిపించి నలుమూలలా చూశాడు.

"ఏమిట్రా అలా చూస్తావు నవ్వుతూ పక్క నేవున్న ఓ దుకా వచ్చాడు పోలీసు ఇనస్పెక్టరు యా

ములో వున్న వ్యక్తి. కృష్ణమూర్తి అతణ్ణి చప్పున గుర్తుకు తెచ్చుకోలేకపోయాడు. మెదడుకి కొంత పని తగిలించాక జ్ఞప్తికి వచ్చింది.

"నువ్వట్రా మధూ! ఒకంతట పోల్చుకోలేకపోయానే... యూనీఫారమ్‌లో వుంటే మనిషివే పూర్తిగా మారిపోయావు? ఎప్పుడొచ్చావేమిటి? వచ్చేముందు ఓకార్డుముక్కయినా వేశావు కాదేంరా?" ప్రశ్నల వర్షం కురిపించాడు కృష్ణమూర్తి.

"నాకు యీ వూరు బదిలీ అయ్యిందిరా! అదీ అకస్మాత్తుగా జరగటంవల్ల నీకు వుత్తరం రాయలేకపోయాను. అందుకే నువ్వేమను కొంటావోనని, నిన్నను రెండు సార్లు మీ యింటికి తిరిగాను. తమరి దర్శనభాగ్యం కలుగుతేనా? రాత్రి తొమ్మిదింటి వరకూ నువ్వు యిల్లుచేరుకోకపోతే, యింట్లోవాళ్లు గాభరా పడతారనైనా వూహించవా యేమిట్రా?" నవ్వుతూ అన్నాడు మధు.

కృష్ణమూర్తి ఆలోచనలో పడ్డాడు. బహుశా మధే ఈ యూనిఫారమ్‌లో వచ్చాడేమో! వీడు తనగురించి అడిగితే, జానకి తప్పుగా అర్థంచేసుకుందేమో!

"అవుతే మధూ, నిన్నను మాయింటికి వచ్చినపుడు రా యూనీఫారమ్‌తోనే వచ్చావా యేమిట్రా?" వింతగా ప్రశ్నించాడు మూర్తి. మధుకి ఆ ప్రశ్న మరీ వింతగా కన్పించింది.

"ఔన్రా! అవుతే ఏం?" ఆశ్చర్యపోతూ అడిగాడు.

అంతే! కృష్ణమూర్తి కడుపుబ్బేట్టు నవ్వటం మొదలు పెట్టాడు. మధు తెల్ల మొహంవేస్తూ "అదేవిట్రా, అలా నవ్వుతావు పిచ్చెత్తినట్టు?" అన్నాడు.

"ఔన్రా మధూ, వచ్చినవాడివి ఫలానా అతను వచ్చాడని చెప్పమని చెప్పకూడదూ! ఇప్పుడు ఇంట్లో ఏడుపులూ, పెడబొబ్బలూ అవుతూంటేనూ!" నవ్వుతూ అన్నాడు మూర్తి.

"ఏవిటీ? ఏడుపులా? ఎందుకురా?" నీర్సైపోయాడు మధు. తను ఏమీ చెప్పకపోయినందువల్ల ముంచుకొచ్చిన ప్రమాదం ఏవిటో అతని వూహకి అందలేదు.

"ఎందుకేవిట్రా? నువ్వీ యూనిఫారమ్‌లో వచ్చావా? నిన్నెప్పుడూ మావాళ్లు చూలేదు కదూ! నేనేదో నేరంచేస్తే నన్ను అరెస్టు చెయ్యడానికే వచ్చివుంటావని వాళ్లు వూహించి గాభరాపడిపోయారు. నువ్వు రెండోసారి వచ్చినప్పుడు నేను ఇంట్లోనే వున్నాను. కాని, నేనింకా ఆఫీసునుండే రాలేదని వాళ్ళు అబద్ధం చెప్పడానికి ఇదే కారణం... నన్ను కక్కురుమననీయలేదంటే నమ్ము"...

మధుకూడా పిచ్చివాడిలా ఒకటే నవ్వు నవ్వటం మొదలుపెట్టాడు.

"ఇంత రాద్ధాంతం జరిగిందంట్రా? పాపం వాళ్ళెంత తల్లడిల్లిపోతున్నారో! తప్పంతా నాదేను... యూనిఫారంలో వెళ్లటం మొదటి తప్పు... వెళ్లినా పేరుచెప్పి నీ స్నేహితుణ్ణని చెప్పకపోవటం రెండో తప్పు. ఔనుగాని, రెండోసారి నేను వచ్చినప్పుడు యింట్లోనే వున్నానంటున్నావుగదా, నా గొంతు అయినా పోల్చలేదట్రా?"

"లేదురా... బైటి తలుపుకీ, లోపల ఇంటికీ మధ్య ఖాళీస్థలం వుందిలే... నీగొంతు వినిపిస్తేగా పోల్చేందుకు? వినిపిస్తే పరుగెత్తుకు రానూ?" నవ్వుతూ అన్నాడు మూర్తి.

"బావుందిరా! వేగిరం యింటికి వెళ్దాం పద... వాళ్లెంత గాభరాపడుతూవుంటారో! అసలు, నేనెప్పుడన్నా అనుకున్నానా ఇలా జరుగుతుందని"... కొంత బాధపడుతూ అన్నాడు మధు.

* * *

తలుపు తట్టిన శబ్దం విని జానకివచ్చి తలుపు తెరిచింది. భర్త, అతని వెనుక పోలీసు యినస్పెక్టరు ఆమె కళ్ళకి అగుపించేసరికి, ఆమె ప్రాణాలు పైపైనే యెగిరిపోయాయి. ఉన్నచోటనే పెదగా యేడవాలనిపించింది... వాళ్ళని చూసీచూడ్డంతో చప్పున వెనుదిరిగి, పరుగు నడకలతో యింట్లోకిపోయి "అత్తయ్యా," అంటూ బావురుమంది.

"ఏమయ్యిందే జానకీ?" అయోమయంగా అంది నరసమ్మ.

"ఆయన్ని ఇనస్పెక్టరు త్రోవలోనే పట్టుకున్నాడు గామోసు, ఇంటికి తీసుకొస్తున్నాడత్తయ్యా" అంది జానకి. నరసమ్మ నోరు తెరిచి విగ్రహంలా నిల్చుండిపోయింది.

అప్పుడే కృష్ణమూర్తి, అతనివెనుక పోలీసు యినస్పెక్టరూ వచ్చారు. కృష్ణమూర్తి మొహంలో నవ్వు అగుపించేసరికి నరసమ్మ కొంత కుదుటపడింది.

"కూర్చోరా మధూ!" అంటూ ఓ కుర్చీ చూపించాడు మూర్తి ఆ ఇనస్పెక్టరుకి. మధు కూర్చుని ఇల్లంతా పరికిస్తున్నాడు.

ద్వారంపక్కనుండి వింతగా ఇదంతా గమనిస్తున్న జానకివేపు తిరిగి "నిన్నను రెండుసార్లు వచ్చిన యినస్పెక్టరు వీడేనా?" అన్నాడు మూర్తి నవ్వుతూ. ఔనన్నట్టుగా తలూపింది జానకి సిగ్గుపడుతూ. ఆమె మనసు బాగా కుదుటపడిం దిప్పుడు.

కృష్ణమూర్తి ఫక్కున నవ్వేడు.

"వీడు నా స్నేహితుడు జానకీ! కొత్తగా ఈ వూరు బదిలీఅయ్యిందట. నన్ను కలుసుకోవాలని డ్యూటీలో వున్నపుడే యిలా మనింటివేపు వచ్చాడు. వచ్చినవాడు పేరూ వూరూ చెప్పకుండా వెళ్ళటంవల్లనే ఇంత రసాభాస జరిగింది. మీరు అనవసరంగా గాభరా పడిపోయారు... నన్నూ గాభరా పెట్టేశారు..."

"ఔను చెల్లాయ్... నన్ను క్షమించాలి. మీరు అనవసరంగా బెంగపెట్టుకున్నారట. నేను మొదట్లోనే పేరుచెప్పి, వచ్చినపని చెప్పివుంటే, కథ ఇంతదూరం వెళ్లివుండేది కాదు. తప్పంతా నాదేను" అన్నాడు సిగ్గుపడుతూ మధు. తనే తెలివితక్కువగా ప్రవర్తించాడని అతని బాధ.

జానకి లోలోన నవ్వుకుంది. నరసమ్మ గట్టిగా ఓమారు నిట్టూర్చింది.

"హమ్మయ్యా! బ్రతికాం నాయనా!" అంది మెల్లగా నవ్వుతూ.

"మీరంతా నన్ను క్షమించాలి..." మళ్లీ అన్నాడు మధు.

"క్షమాపణ కేముందిలేరా! జరిగిందేదో జరిగిపోయింది. కాని, ఇకముందు మాత్రం స్నేహితుల ఇళ్ళకు ఎప్పుడు వెళ్ళినా యూనీఫారంలోమాత్రం వెళ్ళకు నీకు పుణ్యముంటుంది..." గట్టిగా నవ్వుతూ అన్నాడు కృష్ణమూర్తి.

"ఇంకానా! బుద్ధి వచ్చింది..." నవ్వేశాడు మధు.

అంతా ఒక్కసారి ఫకాలున నవ్వేరు. అప్పుడే ఇంట్లో అడుగు పెటిన ప్రకాశం గారు దృశ్యం చూసి ఆశ్చర్యపోయారు... నరసమ్మ సంగతంతా చెప్పేసరికి ఆయనా నవ్వటం మొదలుపెట్టాడు... అందరి నవ్వులూ మిళితమై ఆ ఇంట్లో ప్రతిధ్వనించాయి. ★



మరియు హైదరాబాదు.

